# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు..



వివరాలు మెయిన్‌లో..


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 21 సెప్టెంబరు, 2026 | పేజీలు : 6


## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

సంక్షేమ శాఖ మంత్రి
అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల:** వినాయకుని కృపతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో హిందూ యువ సేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వినాయకుడిని కోరినట్లు మంత్రి తెలిపారు.మంత్రి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, మాజీ జెడ్పీటీసీలు రాజేందర్,ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సాగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి కంటే లక్కీ డ్రాలకే ప్రాధాన్యమా?

వ్యాపార సముదాయాలుగా మారుతున్న
మంటపాలు
రూ 10 నుండి మొదలుకొని 100 వరకు
లక్కీ డ్రా కూపన్లు
ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంతరించినట్లేనా.?







**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** వినాయక చవితి అంటే భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రతీక. గణనాథుడిని కొలుస్తూ కుటుంబాలు, యువత, గ్రామాలు, పట్టణాలు ఒక్కటయ్యే పండుగ ఇది. ఒకప్పుడు వినాయక మండపాలు భజనలు, హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించేవి. భక్తి ప్రధానంగా ఉండేది.కానీ నేటి పరిస్థితుల్లో కొన్ని చోట్ల ఉత్సవాల స్వరూపం మారుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మండపాల వద్ద లక్కీ డ్రాలు, భారీ బహుమతుల ప్రకటనలు, వాణిజ్య ప్రచారాలు అధిక ప్రాధాన్యం పొందుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు ఆదిదేవుడికి ఇష్టమైన లడ్డును భక్తులందరూ ఉత్సాహంగా వేలం నిర్వహిస్తూ వేలం పాటలో దక్కించుకునేవారు. నేడు లడ్డు కూపన్లతో దాన్ని సైతం వ్యాపారంగా మార్చుకున్నారు. భక్తులను ఆకర్షించడానికి ఎలక్ట్రిక్ స్కూటీలు, వాషింగ్ మిషన్లు, గ్రైండర్లు, మొబైల్ ఫోన్లు రైస్ కుక్కర్లు వంటివి మండపాల వద్ద ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేస్తున్నారు. రూ 10 నుండి మొదలుకొని 100 రూపాయల వరకు లక్కీ డ్రాల కూపన్లు పెట్టి లక్షల్లో ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. నిమజ్జన సమయంలో చిరుతల పారాయణంతో ఊరేగింపుగా వెళ్ళిన నాటి రోజులు సమసిపోయి డీజే చప్పుళ్లతో ఊరేగింపులు సాగుతున్నాయి, ఉత్సవాల అసలు లక్ష్యం అయిన భక్తి, సేవ, సంస్కృతి వెనుకబడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.భక్తులను ఆకర్షించడానికి కొత్త కార్యక్రమాలు నిర్వహించడంలో తప్పు లేదు. అయితే అవి పండుగ పవిత్రతను దెబ్బతీయకుండా, ఆధ్యాత్మికతకు అనుగుణంగా ఉండాలి. మండపాలు వ్యాపార ప్రచార వేదికలుగా కాకుండా, సమాజానికి మార్గనిర్దేశం చేసే కేంద్రాలుగా నిలవాలి. భక్తి పేరుతో జరిగే ప్రతి కార్యక్రమం ప్రజల్లో మంచి విలువలను పెంపొందించేలా ఉండాలి.వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు. అలాంటి గణనాథుడి ఉత్సవాలు కూడా సమాజంలోని విభేదాలను తొలగించి ఐక్యతను పెంచాలి. యువతను సేవా కార్యక్రమాల వైపు మళ్లించడం, పర్యావరణహిత విగ్రహాలను ప్రోత్సహించడం, అన్నదానం, కోలాట నృత్యాలు, భజన వంటి సంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తే ఉత్సవాల ఔన్నత్యం మరింత పెరుగుతుంది.ఇది కేవలం నిర్వాహక సంఘాల బాధ్యత మాత్రమే కాదు. ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు, దాతలు అందరూ కలిసి వినాయక ఉత్సవాల అసలు స్ఫూర్తిని కాపాడే దిశగా కృషి చేయాలి. భక్తి ముందు ఉండాలి, వ్యాపారం తర్వాత ఉండాలి. ఆధ్యాత్మిక విలువలను సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలంటే అధికంగా నెలకొల్పడం తగ్గించి, ప్రజలంతా కలిసికట్టుగా ఐక్యంగా ఒక ఊరు ఒకే మండపం అనే నినాదంతో ఆలోచించాల్సిన అవసరం ఎంత ఉంది. భక్తికి ప్రాధాన్యత నిచ్చి లక్కీ డ్రా లను రూపుమాపినప్పుడు మాత్రమే వినాయక మండపాలు నిజమైన ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలిచి,గణనాథుడి ఆశీస్సులకు పాత్రులవుతాయి.

## అస్తవ్యస్తంగా గొల్లవాడ.. కంపుకొడుతున్న మురుగునీరు!

నిర్మాణ కందకాలతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు
అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



**ప్రజాపక్షం/ ముత్తారం** :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని గొల్లవాడ పరిస్థితి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారింది.స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, నరకయాతన అనుభవిస్తున్నారు.సుమారు ఆరు నెలల క్రితం అదే వార్డుకు చెందిన ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం భారీ లోతుతో కందకాలు తవ్వారు.అయితే,ఆ తర్వాత నిర్మాణ పనులను అలాగే మధ్యలోనే నిలిపివేసి వదిలేశారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ లోతైన కందకాల్లో భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది.ఆ నీటిలో పశువులు దిగడం, తిరగడంతో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారిపోయింది.నిల్వ ఉన్న మురుగునీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.దీంతో వార్డు వ్యాప్తంగా తీవ్రమైన దుర్వాసన వస్తోందని,ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దోమల ఉధృతి వల్ల స్థానికులు అంటు వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి,ఆ మురుగునీటి గుంతల్లో కనీసం మట్టినైనా పోయించి పూడ్చివేయాలని కోరుతున్నారు.వార్డు ప్రజలు అనారోగ్యాల బారిన పడకముందే తగిన చర్యలు తీసుకుని తమను రక్షించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం / చొప్పదండి:** పట్టణంతోపాటు మండలంలోని కాట్నపల్లి, రుక్మాపూర్, చాకుంట, ఆర్నకొండ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం ఆదివారం స్థానిక నేతలకు కలిసి సందర్శించారు. వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకల విఘ్నాలను తొలగించే గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. రాష్ట్రంలో భారీగా వర్షాలు పడి పంటలు బాగా పండి ప్రజలంతో సుభిక్షంగా ఉండాలని కురుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్లు గుర్రం సుజీత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతిగౌడ్, పిట్టల వెంకటేశ్, కనుమల్ల రాజశేఖర్, గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ఎన్నం మనోహర్, మునిగాల చందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న బాల బాలికలకు సబ్ జూనియర్ విభాగంలో జిల్లాస్థాయి నెట్ బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించుచున్నట్లు జగిత్యాల జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ఏ అరిఫుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు మల్యాల మండలంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 01 నవంబర్ 2010 తర్వాత జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు.టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు అక్షయ్ వాగ్దేవి హై స్కూల్ చైర్మన్ పోకల నరేష్,పిఈటీ అక్షయ్8179705955 నంబర్ ని సంప్రదించాలన్నారు.

## రోడ్డు భద్రతకు వి.డి.సి, గ్రామపంచాయతీ పాలక వర్గం కీలక తీర్మానం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** ఆర్అండ్‌బీ అధికారుల సూచనల మేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రము నుండి కోజన్ కొత్తూర్ రోడ్, అమ్మకపేట్ రోడ్,వర్షకొండ రోడ్,గోధూర్ రోడ్ల వెంట డాంబర్ రోడ్డుకు ఇరువైపులా రెండు గజాల స్థలం విడిచి రైతులు పంటలు సాగు చేసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ధర్మసాగర్ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం వి.డి.సి, గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశమై ఈ మేరకు తీర్మానం చేశారు.రోడ్డు పక్కన పంటలు సాగు చేయడం,రహదారులను ఆక్రమించడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉన్నందున నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సమావేశంలో సూచించారు. గ్రామంలోని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని రైతులు పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.

## వైభవంగా సాయి మానేరు బాల గణేషుడి నిమజ్జనం

**ప్రజాపక్షం /కరీంనగర్ టౌన్ :** స్థానిక మంకమ్మతోటలోని సాయి మానేరు హైస్కూల్ లో ప్రతిష్టించిన మట్టి బాల గణేశుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిమజ్జనానికి ముందు విద్యార్థులు, ఉపాధ్యాయులు గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి కారుపైకి ఎక్కించి ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యా సంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గణపతికి పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి తరలిస్తుండగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తి గీతాలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ టపాసులు కాలుస్తూ సందడి చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని ప్రతిష్టించి నిమజ్జనం చేయడం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించామని చైర్మన్ అనంతరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందిపాల్గొన్నారు.

# ఇంటింటా హనుమాన్ జెండా



**ప్రజాపక్షం / కొత్తపల్లి :** రామాయణం, భారతం, భగవద్గీత గ్రంధాలను వారసత్వ సంపదగా భావితరాలందరికీ వాటి గొప్పతనాన్ని తెలియజేసినప్పుడే హిందుత్వం అనేది ఫరిడవిల్లుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరివార్ జిల్లా బాధ్యులు డా.రమణాచారి అన్నారు. ఇంటింటా హనుమాన్ జెండ్ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కరీంనగర్ పట్టమంలో కట్టరాంపూర్ వినాయకనగర్‌లో గత 29 ఏళ్లుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు డా.రమణాచారి, సీఏ నిరంజనాచారి, 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య, సాన్వీ విద్యా సంస్థల అధినేత యెర్రంశెట్టి మునీందర్, మాజీ కార్పొరేటర్ మర్రి భావన సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.రమణాచారి మాట్లాడుతూ ఇంటింటా హనుమాన్ జెండా అనేది కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గడపలోనే కులం గడప దాటితే హిందువులం అని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. హిందుత్వాన్ని నీరుగార్చడం కోసం విదేశీ కుట్రలు సాగుతున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని అన్నారు. హిందుత్వం కోసం ప్రాణాలు వదిలిన ఛత్రపతి శివాజీ లాంటి వీరగాథలను చిన్నారులకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సొగాని కొమురయ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిపై హనుమాన్ జెండా ఎగురాలనే సంకల్పంతో కాలనీవాసులు చేస్తున్న కార్యక్రమం చాలా గొప్పదని ఎక్కడ హనుమంతుడు ఉంటాడో అక్కడ అన్నింటా విజయం చేకూరుతుందని పేర్కొన్నారు. సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడానికి గణేశ్ మండపాలను సద్వినియోగం చేసకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా రూపకల్పనగా వ్యవహరించిన పురోహితులు గోపికృష్ణ శర్మను కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, పిల్లలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవడంలో విఫలం'

**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు సరైనా ప్రభుత్వ అనుమతులు, రిజిస్ట్రేషన్లు, ఇతర తప్పనిసరి ధ్రువపత్రాలు లేకుండానే నిర్వహిస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా వైద్యాశాఖ పూర్తిగా విఫలమయ్యిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ లు ఒక ప్రకటనలో ఆరోపించారు. వైద్య శాఖామంత్రి కి కనీసం వైద్య శాఖ పై పట్టు లేకపోవడం సిగ్గుచేటని వైద్య శాఖ మంత్రి నియమాకమైనప్పటి నుంచి కరీంనగర్‌కు రాలేని దుస్థితి ఉందని విమర్శించారు. కరీంనగర్ నగరంలో కొన్ని ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం, అవసరమైన ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ లేకపోవడం, వైద్య సంస్థలకు అవసరమైన అనుమతులు లేకపోవడం వంటి అంశాలు ప్రజల భద్రతకు ఆందోళన కలిగిస్తున్నాయని వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కరీంనగర్ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ఆసుపత్రులను పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులకు నోటీసులు జారీ చేసి, అవసరమైన సందర్భాల్లో కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అఖిలభారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో వైద్య శాఖ అక్రమాలు, అవినీతిపై ఆందోళన చేస్తుందని పోలోజు రంజిత్, బ్రాహ్మణపల్లి యుగంధర్ హెచ్చరించారు.

## కులగణన జాతీయ వార్‌రూమ్ కోఆర్డినేటర్‌గా రుద్ర సంతోష్ కుమార్



**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** తెలంగాణలో కులగణన ప్రక్రియను బూత్‌స్థాయి వరకు విజయవంతంగా సమన్వయం చేసిన రుద్ర సంతోష్ కుమార్‌కు కాంగ్రెస్ అధిష్టానం జాతీయస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించింది. దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ కులగణన 100 రోజుల క్యాంపెయిన్‌కు ఏఐసీసీ వార్‌రూమ్ కోఆర్డినేటర్‌గా ఆయన నియమితులయ్యారు. ఈమేరకు ఏఐసీసీ నియామాక పత్రం జారీ చేసింది. తెలంగాణలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా భవన్‌లో వార్‌రూమ్ కాల్ సెంటర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి 100కు పైగా కుల సంఘాలు, 35000 మందికి పైగా బూత్‌స్థాయి కార్యకర్తలను అనుసంధానించడంలో సంతోష్ కుమార్ కీలకపాత్ర పోశించారు. ఈ క్షేత్రస్థాయి అనుభవానికి జాతీయ నాయకత్వం గుర్తింపునిచ్చింది. సెప్టెంబర్ 8న ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో నేషనల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజు అధ్యక్షతన జరిగిన జాతీయ ఓబీసీ వర్క్‌షాప్‌లో సంతోష్ కుమార్ 45 నిమిషాల సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. 100 రోజులపాటు 15 వారాల కార్యచరణలో భాగంగా రాష్ట్రస్థాయి వార్‌రూమ్‌ల ఏర్పాటు మాస్టర్ ట్రైనర్ల ఎంపిక, డిజిటల్ మానిటరింగ్, వీక్లీ రిపోర్టింగ్‌పై రూపొందించిన బ్లూప్రింట్‌కు ఏఐసీసీ నేతలు ఆమోదం తెలిపారు. తెలంగాణ వార్‌రూమ్ నుంచి ఢిల్లీ కేంద్ర సమన్వయ వేదిక వరకు ఆయన బాధ్యతలు విస్తరించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/ధర్మపురి :** ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని 1981 ఎస్సెస్సీ మిత్రబృందం కన్వీనర్ జక్కు రవీందర్ అన్నారు.ఆదివారం ధర్మపురిలో 1981 ఎస్సెస్సీ మిత్రబృందం ఆధ్వర్యంలో ఇటీవల జాతీయ,రాష్ట్ర,జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రభుత్వ సత్కారం పొందిన ధర్మపురికి చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందిన వారిని సన్మానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని మిత్రబృందం సభ్యులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన నూగూరి అర్చన,రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కూరగాయల చంద్రశేఖర్‌తో పాటు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన చల్ల జనార్ధన్,జన్మంచి నర్సయ్య,ఆసం శ్రీనివాస్,దొంతుల శ్రీధర్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటాలను అందజేశారు.ఈ సందర్భంగా జక్కు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ,నైతిక విలువలు,సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని అభినందించడం ద్వారా మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ధర్మపురి ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయులు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందడం ప్రాంతానికి గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి జక్కు పద్మ, ఎంఈఓ శ్రీమతి సీతాలక్ష్మి, 1981 ఎస్సెస్సీ మిత్రబృందం కన్వీనర్ జక్కు రవీందర్‌తో పాటు మాడిశెట్టి శ్రీనివాస్, వొడ్నాల రాజన్న, రాపర్తి రాములు, వద్లూరి గంగరాజయ్య, బొమ్మకంటి లక్ష్మి నర్సయ్య, చంచుకాల కిష్టయ్య, గునిశెట్టి కాశీనాథం, మామిడిపల్లి శ్రీనివాస్, కుమ్మరి మల్లేశం,జన్మంచి జానకి,తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

## ఘనంగా గాయత్రి యజ్ఞం, హోమం

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కండ్లపెల్లి గ్రామంలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అట్టహాసంగా గాయత్రి య జ్ఞం హోమం నిర్వహించారు.గ్రామంలోని బాల గణేష్ యూత్ గత మూడు సంవత్సరా ల నుండి అట్టహాసంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఇందులో భాగం గా గాయత్రీ యజ్ఞం హోమం నిర్వహించడంతో పాటు పెద్ద ఎత్తున మహిళలు భక్తులు భజన మండలి సభ్యులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఈ వార్తకు ఫోటో ఉంది.

## నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయండి

### హిందూ ఉత్సవ సమితి పిలుపు



**ప్రజాపక్షం / చొప్పదండి :**హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించనున్న సామూహిక వినాయక నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం స్థానిక బ్రహ్మంగారి దేవాలయంలో ఉత్సవ సమితి సమావేశం నిర్వహించారు. గణనాధుల నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధ, ఐక్యతతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ సామూహిక నిమజ్జన ఉత్సవంలో ఆత్మీయ హిందూ బంధువులు, భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నిమజ్జన ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునిందర్, నాయకులు దండే లింగయ్య, లక్ష్మి రాజం, దండే సత్యానందం, మంచికట్ల మల్లేశం, అనుకారి సాయికృష్ణ, బొద్దుల కోటేశ్వర్, తాడూరి విజ్ఞానచారి, చెల్లోజు శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు... మహోన్నత వ్యక్తి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** అంబేద్కర్ అంటే వ్యక్తి కాదు మహోన్నత వ్యక్తి అనిమాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు నర్ర రాజేందర్ పేర్కొన్నారు.ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.నర్ర రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజేందర్ మాట్లాడుతూభారత రాజ్యాంగం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు. రాజ్యాంగ హక్కులను తెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడి వాటిని సాధించుకోవాలని సూచించారు.నేటి యువత విలువలు,ఆశయాలకు దూరమై యువత చెడు మార్గాల వైపు వెళ్లడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడుఆఫ్ఇండియాజగిత్యాలజిల్లాఅధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్, ఉన్నారు.

## ముఫ్తీ ముజీబ్ ఖాస్మి ఆకస్మిక మృతి

**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ మత గురువు ముఫ్తీ ముజీబ్ ఖాస్మి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలియడంతో కోరుట్ల పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మతపెద్దలు, ప్రముఖులు, వివిధ వర్గాల ప్రజలు ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.ముఫ్తీ ముజీబ్ ఖాస్మి మతపరమైన సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారని పలువురు గుర్తుచేశారు.ముఖ్యంగా కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేసి,ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ వారికి మార్గదర్శకత్వం అందించారని, అవసరంలో ఉన్న వారికి తనవంతు సహాయం చేస్తూ సోదరభావం,శాంతి, ఐక్యత కోసం కృషి చేశారని పలువురు పేర్కొన్నారు.ముఫ్తీ ముజీబ్ ఖాస్మి మృతి సమాజానికి తీరని లోటని జామియాతే ఉలమా జిల్లా అధ్యక్షులు మాజహర్ ఖాస్మి అన్నారు. ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ, "అల్లాహ్ ఆయనకు మగ్ఫిరత్ ప్రసాదించాలని, కుటుంబ సభ్యులకు సబ్ర్ కలిగించాలని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.ఆయన మృతి పట్ల ముస్లిం మత పెద్దలు, ప్రముఖులు, వివిధ వర్గాల ప్రజలు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముఫ్తీ ముజీబ్ ఖాస్మి ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

# పర్యావరణ పరిరక్షణకు అండగా సర్పంచ్

## 12 మట్టి గణపతి మంటపాలకు రూ . 24000 విరాళం

ప్రజాపక్షం/గొల్లపల్లి : పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామం ఆదర్శంగా నిలిచింది.వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని 12 గణేష్ మండపాల్లో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించడం పట్ల గ్రామ సర్పంచ్ కాసం రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.ఆదివారం గ్రామంలోని అన్ని మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుతూ, సాంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పూనుకున్న ప్రతి మండప నిర్వాహకులను



ప్రోత్సాహిస్తూ పర్యావరణహితంగా వేడుకలు నిర్వహిస్తున్నందుకు గాను మండపాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా ప్రతి మండపానికి రూ. 2,000 చొప్పున, మొత్తం 12 మండపాలకు రూ. 24,000 నగదు విరాళాన్ని సర్పంచ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాసం రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి ) విగ్రహాల వల్ల జరిగే కాలుష్యాన్ని నివారించేందుకు గ్రామ యువత, భక్తులు మట్టి గణపతులను ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణంలో అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,ఈ క్రమంలో గ్రామ యువత ,గ్రామస్తులు ఒకే తాటిపైకి వచ్చి 12 మండపాల్లో మట్టి గణపతులనే పూజించడం ఎంతో గర్వకారణం .పర్యావరణ స్పృహతో వ్యవహరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు అని తెలిపారు . భవిష్యత్తులో కూడా గ్రామంలో ఇలాంటి పర్యావరణహిత కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రముఖులు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక నేత గట్టయ్యకు ఘనంగా జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/పెద్దపల్లి : కార్మిక నేత, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మాజీ అధ్యక్షులు కామ్రేడ్ వై. గట్టయ్య పుట్టినరోజు సందర్భంగా ఏఐటియుసి ఓసిపి 5 ప్రాజెక్టు కమిటీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి మాదన మహేష్ మాట్లాడుతూ కామ్రేడ్ గట్టయ్య 1965లో యూనియన్ లో టైపిస్టుగా చేరి,దివంగత భాస్కర్ రావు నేతృత్వంలో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పాటుపడిన నేత అని అన్నారు. యూనియన్ లో టైపిస్టు నుంచి అధ్యక్షులుగా వివిధ హోదాల్లో అంచెలంచెలుగా ఎదిగి యూనియన్ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం అనారోగ్య కారణంగా యూనియన్ కు దూరంగా ఉన్నప్పటికీ ఆయన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని, తన శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ప్రాజెక్టు కార్యదర్శి జి. ప్రభుదాస్,ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి,నాయకులు మాదిరెడ్డి శ్రీధర్, ఎం. చక్రపాణి, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ పాల్గొని గట్టయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రెస్‌క్లబ్ ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంటుంది



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ప్రజాసమస్యలు వెలికితీసి ఉన్నది ఉన్నట్లుగా వాస్తవాలు రాయటమే జర్నలిజమని ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మబాలచందర్‌రెడ్డి అన్నారు.ఆదివారం సాయి మణికంఠ ఫంక్షన్‌హాల్‌లో నూతన కార్యవర్గం గౌరవఅధ్యక్షులు మిట్టపల్లి లక్ష్మీ నారయణ చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేయించారు.అధికారులు ,ప్రజాప్రతినిధులు,శ్రేయోభిలాషులు ,ముఖ్య అతిథిగా ఎస్పై రమేష్‌గౌడ్,మాజీ జడ్పీటీసి చీటిలక్ష్మణ్‌రావు,ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాభేగం గౌస్,కొండరమేష్‌గౌడ్,కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటనర్సయ్య,మండల అధ్యక్షులు సుడిదరాజెందర్,జిల్లా ప్రధానకార్యదర్శి వంగగిరిధర్ రెడ్డి,రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు సింగిల్ విండో చైర్మెన్ గుండారపుకృష్ణారెడ్డి,వర్సకృష్ణహరి,లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బోయినమహాదేవ్,వర్తకవ్యాపార సంఘం అధ్యక్షులు, ఆయా గ్రామసర్పంచులు హాజరై శుభాకాంక్షలు తెలియచేయగా జర్నలిస్టులు కృతజ్ఞతలు చెప్పారు.

# మోడల్ స్కూల్‌కు జాతీయ స్థాయి గుర్తింపు



ప్రజాపక్షం/ముత్తారం : భారతదేశవ్యాప్తంగా ఎంపికైన 26 ప్రతిష్ఠాత్మక పాఠశాలల్లో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో గల తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల స్థానం దక్కించుకొని సరికొత్త రికార్డు సృష్టించింది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బోయింగ్ సుకన్య స్టెమ్ ల్యాబ్'కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక పాఠశాలగా ఇది నిలిచింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్,మ్యాథ్స్ (STEM)రంగాలలో అత్యాధునిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. మన ప్రాంత విద్యార్థి వృద్ధికి,ఈ ప్రతిష్ఠాత్మక ల్యాబ్ సాధనకు నిరంతరం మద్దతు, మార్గదర్శకత్వం అందిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలకు జాతీయ స్థాయిలో ఈ గౌరవం దక్కడం పట్ల స్థానిక సర్పంచ్ రాపెల్లి రాజయ్య,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బద్ది పోచమ్మ వీధిలో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధిలో రాజన్న యూత్‌ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ సిద్ధి బుద్ధి వినాయకుని సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వేములవాడ పురపాలక సంఘం చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, డీఎస్పీ శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా అతిథులు గణనాథుడికి వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతులు సమర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను రాజన్న యూత్ ప్రతినిధులు, సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. అన్నప్రసాద మహోత్సవానికి ఆర్థిక, భౌతిక సహాయ సహకారాలు అందించిన దాతలకు, స్థానిక వీధి ప్రజలకు, పాల్గొన్న భక్తులకు రాజన్న యూత్ ప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న యూత్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ప్రజాపక్షం/సుల్తానాబాద్: విఘ్నేశ్వరుడి దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని సుగ్లాంపల్లి (శ్రీరాములపల్లి) ఏర్పాటు చేసిన గణనాథుని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సంపత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.విఘ్నాలు తొలగించి ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ సంపత్,మహేష్,మురళి రెడ్డి,పూర్ణ సాయి,నరేష్, హరీష్,శంకర్,తదితరులు ఉన్నారు.

# అయోధ్యనగర్‌లో ఘనంగా ఉత్సవాలు



ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణం అయోధ్యనగర్‌లో అయోధ్య సేన కమిటి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం గణేష్ మండపంలో భక్తులు భగవద్గీత పారాయణం చేశారు. ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదాన దాతలు పూదరి స్వప్న,శ్రీశైలం దంపతులు, వారి కుమారులు సాయి వరుణ్, మహితలను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కౌశిక లత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ అయోధ్యసింగ్, ఉత్సవ కమిటి సభ్యులు మల్లెంపల్లి శ్రీనాథ్, నేరేడు సాయికుమార్, దుబ్బ అనిల్‌సాయి, నేరేడు వినోద్, శ్రీకాంత్, మల్లెంపల్లి అనసూర్య, కుక్క గంగాప్రసాద్, మిడివెల్లి సంధ్య, నర్మదా, కుక్క సుమలత, గంధం సాయిశా పాల్గొన్నారు.

# యువతి హత్య కేసు ఛేదింపు; ఇరువురి అరెస్టు



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన యువతి అనుమానాస్పద మృతి కేసును గోదావరిఖని పోలీసులు ఛేదించారు. ఆదివారం ఎసీపీ మడత రమేష్ ఆధ్వర్యంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎసీపీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన నిందితుడు సుల్తానాబాద్ మండలం గారెపల్లికి చెందిన నవీన్‌కుమార్‌కు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీసీసీ నస్పూర్‌లోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో కాంట్రాక్టు అధ్యాపకుడు. 2022లో సింగరేణి పాలిటెక్నిక్‌లో చదివే సమయంలో యువతితో పరిచయం ఏర్పడింది. తర్వాత యువతి హైదరాబాద్‌లో బిటెక్ మైనింగ్ చేస్తూ శిక్షణకై గోదావరిఖనికి వచ్చింది. ఈ క్రమంలో ఆర్‌జి1 ఏరియా జీడీకె2, 2ఎ ఇంక్లయిన్ గనిలో ఓవర్‌మెన్ అయిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన బొమ్మకంటి రవికుమార్‌తో ఆమెకు పరిచయం కావడం, నవీన్‌కుమార్‌తో దూరంగా ఉండటంతో ఆగ్రహానికి గురైన నవీన్ ఈనెల 12న ముందస్తు ప్రణాళికతో యువతిని ఎఫ్‌సిఐ క్రాస్‌రోడ్ వద్ద కారులో ఎక్కించుకుని బలవంతంగా పురుగుల మందు తాగించారు. యువతి స్పృహ కోల్పోయిన తర్వాత కారులోనే తిప్పుతూ వైద్యానికి ఆలస్యం చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ముందుగానే ఆమెతో సూసైడ్ నోట్ రాయించి ఫోటో తీశారు. తర్వాత ఆమెను ఇంటికి తీసుకెళ్లి తల్లిదండ్రులకు అప్పగించాడు. రవికుమార్ అత్యాచారం చేయడం వల్లే మీ కుమార్తె ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని సూసైడ్ నోట్ కూడ రాసిందని వారిని నమ్మించి వారితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరారయ్యాడు. చికిత్స పొందుతూ మరుసటి రోజు యువతి మరణించింది. నిందితుడు ఆధారాలు ధ్వంసం చేసి కారు కడిగి హైదరాబాద్‌కు పారిపోయాడు. సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేసిన పోలీసులు నవీన్‌కుమార్‌పై కేసు నమోదు చేసి గోదావరిఖని కోల్‌బెల్ట్ వంతెన గంగానగర్ వద్ద అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన కారు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ట్యాబ్ స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా దర్యాప్తు అనంతరం రవికుమార్‌పై కూడ కేసు నమోదు చేసి ఓసిపి 5 గని వద్ద అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బొమ్మకంటి రవికుమార్‌పై వచ్చిన ఆరోపణలు, సింగరేణి అధికారులకు యువతి ఇచ్చిన ఫిర్యాదుపై నిర్లక్ష్యం అంశాలపై కూడ దర్యాప్తు కొనసాగుతుందని ఎసీపీ రమేష్ తెలిపారు.

# 'చలో ఖమ్మం' జయప్రదం చేయండి

ప్రజాపక్షం/అంతర్గాం : ఖమ్మంలో ఈనెల 28, 29, 30వ తేదీలలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం(ఎఐకెఎంఎస్) జాతీయ 4వ మహాసభలు, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం అంతర్గాం మండల కేంద్రంలో గోడపత్రికలను నాయకులు మెరుగు చంద్రయ్య, గుండేటి మల్లేశం, కొల్లూరి మల్లేశంలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు భరోసా నిధుల విడుదలలో జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధర, రుణ ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన ఎఫ్‌టిఏ ఒప్పందాలను రద్దు చేయాలని, విబిజి రాంజీ చట్టాన్ని ఉపసంహరించి, ఉపాధి హామీ కింద 200 రోజుల పని, రూ.700 కూలీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.ఆనంద్, ఎ.దేవయ్య, జి.రవి, ఒ.తిరుపతి, ఎం.శ్రీనివాస్, జె.నాగరాజు, ఎండి.గౌసోద్దీన్, ఎ.మల్లయ్య, ఎ.సమ్మయ్య, పి.రాజేశం, రాజకొమురయ్య, శంకర్‌లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ స్కూల్‌కు చెందిన విద్యార్థినిలు బి.శ్రీహర్షిత, పి.సజియాభాను, సిహెచ్.ప్రణతి, బి.భవిష్య, కె.సహస్రలు తెలంగాణ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కోచ్ కృష్ణమూర్తిగౌడ్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ మహేందర్, అల్ట్రాటెక్ సిమెంటు కర్మాగారం యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థినిలను అభినందించారు.

# మంచిర్యాల కాంగ్రెస్‌లో రాజకీయ సునామీ!

### పిఎస్‌ఆర్ కోటపై జగన్ తిరుగుబాటు బాంబు
### అసమ్మతి రథసారథిగా మారిన మాజీ ఆప్తుడు

**ప్రజాపక్షం / మంచిర్యాల :** నిన్నటివరకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుకు కుడిభుజంగా ఉంటూ కోటను కంటికి రెప్పలా కాపాడిన ఆప్తుడే.. నేడు ఆ కోట పునాదులనే పెకిలించేందుకు సిద్ధమయ్యారు. నియోజకవర్గంలో పిఎస్‌ఆర్ కనుసన్నల్లో వ్యవహారాలన్నీ నడిపించిన మంతెన జగన్ మోహన్‌రావు ఏకంగా ఎదురుతిరిగి యుద్ధభేరి మోగించడం మంచిర్యాల కాంగ్రెస్‌లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎమ్మెల్యే ఏకఛత్రాధిపత్యానికి గండికొట్టేందుకు అసమ్మతి వర్గానికి సర్వసైన్యాధ్యక్షుడిగా మారిన జగన్.. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణల దన్నుతో నేరుగా పిఎస్‌ఆర్‌పైనే సవాల్ విసురుతున్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని అణచివేసే తీరుతో విసిగిపోయిన స్థానిక ప్రజాప్రతినిధుల అసంతృప్తికి జగన్ మోహన్ రావు నాయకత్వం వహిస్తున్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎమ్మెల్యే వ్యవహరిస్తుండటంతో, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఏకం చేసి జగన్ తిరుగుబాటు బావుటా ఎగరేసారు. పిఎస్‌ఆర్ రాజకీయ బలాబలాలు, బలహీనతలు పూర్తిగా తెలిసిన మాజీ ఆప్తుడే వ్యతిరేక శిబిరానికి వ్యూహకర్తగా మారడంతో నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. తెరవెనుక సాగిన అసమ్మతి మంతనాలు సెప్టెంబరు 18న ఇందారం చౌరస్తా వేదికగా బహిరంగ సమరంగా మారాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే మంతెన జగన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో ఎంపి గడ్డం వంశీకృష్ణ మంచిర్యాలలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జగన్ సారథ్యంలో ఎంపి చేపట్టిన ఈ బలప్రదర్శన నేరుగా పిఎస్ ఆర్ ప్రాబల్యానికే గొడ్డలిపెట్టుగా మారింది. పార్టీలో వర్గపోరు లేదంటూ మంత్రి వివేక్ పైకి ప్రకటనలు చేస్తున్నప్పటికీ, జగన్‌ను అస్త్రంగా మ లచి పిఎస్‌ఆర్‌ను ఏకాకిని చేసే రాజకీయ వ్యూహం అమలవుతోందని ఈ పర్యటనతో స్పష్టమైంది. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు సైతం ఈ రాజకీయ పరిణామాలతో తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

తన కేడర్ బలాన్ని నిరూపించుకునే ప్ర యత్నం చేసినప్పటికీ, జగన్ నేతృత్వంలోని అసమ్మతి వర్గం రోజురోజుకూ విస్తరిస్తోంది. అ టు పిఎస్‌ఆర్ తనకు ఉన్న స్థానిక సంస్థల పట్టును నిలుపుకోవాలని చూస్తుండగా, ఇటు మంత్రి వివేక్, ఎంపి వంశీలు జగన్‌ను ముందు పెట్టి కంచుకోటకు బీటలు వారుస్తున్నా రు. నిన్నటివరకు పిఎస్‌ఆర్ నీడలో ఉన్న నేతలే నేడు ప్రత్యర్థి శిబిరానికి ఆయుధాలుగా మారడంతో మంచిర్యాల రాజకీయం నిప్పుల కుంపటిలా మారింది. ఈ ఆధిపత్య పోరులో పిఎస్‌ఆర్ బలం నిలుస్తుందా లేక జ గన్ తిరుగుబాటు దెబ్బకు కోట కూలిపోతుందా అ న్నది ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## బాధ్యతగా పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు



**ప్రజాపక్షం / దండేపల్లి :** ఉద్యోగులు, నాయకులు సమాజం కోసం బాధ్యతగా పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, మున్నూరు కాపు మండల అధ్యక్షుడు జాబు సుగుణాకర్ పేర్కొన్నారు. ఆదివారం దండేపల్లి మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఇటీవల సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన ముత్యాల శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత అప్పాల మనోహర్, నిర్మల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఇప్ప లావణ్య, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు కొండు రామన్నను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో పనిచేస్తూ సంఘ బలోపేతానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్, నాయకులు అన్నం సత్యనారాయణ, కొండు జనార్ధన్, బొలిశెట్టి బుచ్చన్న, గుర్రం గంగన్న, రాస శేఖర్, కళ్లెం రాజన్న, పూరెళ్ళ నాగన్న, గాండ్ల సత్యనారాయణ, బక్కంశెట్టి వెంకటేష్, బొలిశెట్టి గురువయ్య పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం / జైనూర్ :** విద్యార్థులకు చదువుతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని ప్రిన్సిపాల్ సూఫియా పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని టీఎస్‌ట్రిమిస్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులతో పాటు నిత్యం అవసరమయ్యే వివిధ రకాల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు యూనిఫాంలు, షూస్, సాక్స్, ప్లేట్లు, వా టర్ గ్లాసులు, బాల్స్, స్పూన్లను అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలలో అందించిన సామగ్రిని సద్వినియోగం చేసుకొని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### కళాజాత ప్రదర్శనలో కళాకారుల పిలుపు



**ప్రజాపక్షం / హాజీపూర్ :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి పర్యవేక్షణలో ఆదివారం హాజీపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు సీజనల్ వ్యాధులపై ప్రజలకు ఆటపాటల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం, ఆసరా పింఛన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతుబీమా, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతుభరోసా వంటి పథకాల ప్రయోజనాలను కళారూపాల ద్వారా వివరించారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొప్పర్తి సురేందర్, కుమ్మరి శ్రవణ్ కుమార్, కొప్పర్తి రవీందర్, బీర్పూర్ శ్రీనివాస్, సల్లూరి కృష్ణయ్య, కాసిపేట సంతోష్, కోదాది సోమశేఖర్, వావిలాల నాగలక్ష్మి, సల్లూరి సత్యనారాయణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సేవా భారతి 5కె, 10కె రన్




**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** ప్రతి ఒక్కరూ నిత్యం ఫిట్‌నెస్ సాధన చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సేవా భారతి రాష్ట్ర సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు. సేవా భారతి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద నిర్వహించిన 5కె, 10కె రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఫిట్ ఇండియా స్ఫూర్తితో ఫిట్ మంచిర్యాల నినాదంతో నిర్వహించిన ఈ పరుగులో యువతీ యువకులు, మహిళలు, వాకర్స్, వైద్యులు, ఉద్యోగులతో పాటు సుమారు 1,200 మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడం అభినందనీయమన్నారు. పట్టణ ప్రజలంతా ఫిట్ మంచిర్యాల సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఆశ్రమం అధ్యక్షుడు ఓడ్నాల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, కస్తూరి నాగరాజు, బోట్ల సత్యం, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, బియ్యాల సతీష్‌రావు, దేగ బాపు, ఆకుల అశోక్ వర్ధన్, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ స్వప్నరాణి, బింగి ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వీధి దీపాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ

### సర్పంచ్ తొడసం రాజేందర్



**ప్రజాపక్షం / జైనూర్ :** రాత్రివేళల్లో గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెలుగులు నింపేందుకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు పవర్‌గూడ సర్పంచ్ తొడసం రాజేందర్ పేర్కొన్నారు. మండలంలోని పవర్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని పవర్‌గూడ, కాలేజ్‌గూడ గ్రామాల్లో ఆదివారం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ కార్మికులతో కలిసి సర్పంచ్ క్షేత్రస్థాయిలో ఉంటూ పనులను దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత, రవాణా సౌలభ్యానికి ప్రాధాన్యం ఇస్తూ పంచాయతీ పరిధిలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా దీపాలను బిగిస్తామన్నారు. వీధి దీపాల ఏర్పాటుతో చీకటి సమస్య తీరిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ, మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ పాలకవర్గం ఇలాగే చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/లక్ష్మ ణ చందా :** మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ పడిగల లక్ష్మి అంజయ్య గత కొన్ని రోజుల నుండి భార్యాభర్తలు ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొండ్ర నరేష్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి నారా గౌడ్,మాజీ సర్పంచులు తునికి నారాయణ,ప్రతాప్ రెడ్డి,గంగాధర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్,గంగారెడ్డి,బాబా పూర్ ఉపసర్పంచ్ సురేష్ రెడ్డి,వడ్యాల్ ఉప సర్పంచ్ రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వినాయకుడి నవరాత్రి వేడుకలు





**ప్రజా పక్షం/నర్సాపూర్ (జి) :** నర్సాపూర్ జి మండలం తిమ్మాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.గ్రామంలోని ప్రతి వీధిలోను,ప్రతి కూడలిలోనూ కొలువై ఉన్న గణనాథుడిని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తుతున్నారు. చిన్నలు, పెద్దలు అనే తేడా లేకుండా గ్రామాల ప్రజలంతా భక్తి పరవశంతో వేడుకల్లో పాల్గొంటున్నారు. నిత్యం భజనలు, ప్రత్యేక పూజలు,మంగళ హారతులతో తిమ్మాపూర్ గ్రామం ఒక పుణ్యక్షేత్రాన్ని తలపిస్తోంది.ఈ వేడుకల సందర్భంగా గ్రామంలోని ప్రతి వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. స్వామివారిని దర్శించు కోవడానికి వస్తున్న భక్తులకు, గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులు ఎక్కడ లోటు లేకుండా స్వయంగా వడ్డనలు చేస్తూ అన్నప్రసాదాన్ని వితరణ చేస్తున్నారు. గ్రామంలోని భక్తి భావం,ఉత్సవ కమిటీల క్రమశిక్షణ, సేవ గుణం నలుమూలలా ప్రశంసలు అందుకుంటున్నాయి.

## శాంతి యూత్ అన్నదానం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన వినాయక మంటపంలో శాంతి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా భక్తులు 108 రకాల ప్రసాదాలను తయారు చేసి వినాయకునికి సమర్పించారు.అనంతరం పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఈసారపు నవీన్, చరణ్,రవి తేజ,సాయిపవన్, మల్లేష్,శివ,కల్యాణ్ యూత్ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెట్ల కొమ్మల తొలగింపు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్ల కొమ్మలను సర్పంచ్ గడల ప్రసాద్, ఉపసర్పంచ్ రాజేశ్వర్, వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం తొలగించారు. అనంతరం గ్రామంలో ప్రజలకు రాత్రి వేళల్లో రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా మెరుగైన వెలుతురు కోసం పాడైపోయిన లైట్లను తొలగించి నూతన లైట్లను ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశల వారిగా చేపడుతున్నామని పాలకవర్గ సభ్యులు తెలిపారు.

## ఉద్యోగాలు ఇవ్వకుంటే రవీంద్రభారతిని ముట్టడిస్తాం

### ఉద్యమ కళాకారుల హెచ్చరిక



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సాంస్కృతిక సారథి విభాగంలో తెలంగాణ ఉద్యమ కళాకారులకు వెంటనే ఉద్యోగాలు ప్రకటించాలని నిరుద్యోగ కళాకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో కొమురం భీం జిల్లా కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు గడిచినా నియామకాల ఊసే లేదని, మాయమాటలతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు ఉద్యోగ నియామక జిఓను తక్షణమే అమలు చేయాలన్నారు. స్పష్టమైన ప్రకటన వెలువరించని పక్షంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఉద్యమంలో పోరాడిన కళాకారుల పాత్రను గుర్తించి న్యాయం చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డొంగ్రీ సంతోష్, జిల్లా అధ్యక్షులు మేడి కార్తీక్, రామిళ్ల రమేష్, దుర్గం సమ్మక్క, గాడమల్ల మౌనిక పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజాసేవ

ప్రజాపక్షం/ముత్తారం : రాజకీయ పార్టీలకు అతీతంగా,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని మంథని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంకేశనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు రామగళ్ల రమేష్ తన వ్యక్తిగత అవసరం నిమిత్తం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు వచ్చారు.విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి,ఆయన పనిని వెంటనే పూర్తి చేసి పంపించారు. రాజకీయ భావజాలాలు వేరైనా, సాయం కోరి వచ్చిన వ్యక్తి ఏ పార్టీకి చెందినవాడనే పట్టింపు లేకుండా మంత్రి స్పందించిన తీరు స్థానికంగా చర్చనీయాంశమైంది. తన అవసరాన్ని గుర్తించి తక్షణమే స్పందించి పని పూర్తి చేసినందుకు గాను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రామగళ్ళ రమేష్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలందరూ.. సంతోషాలతో ఉండాలి

సర్పంచ్ రవీందర్ రావు



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా కాలనీలో ప్రతిష్టించిన గణనాథుడిని ముత్తారం సర్పంచ్ రవీందర్ రావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు మాజీ సర్పంచ్ తాటిపాముల వకులరాణి శంకర్,సింగిల్ విండో డైరెక్టర్ బుచ్చంరావు కూడా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు, దళిత కులస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ రవీందర్ రావు,ఇతర ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణనాథుడి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు.

## ఘనంగా సీరత్-ఉన్-నబీ

ప్రజాపక్షం/ముత్తారం : మిలాద్‌ఉన్‌నబీ సందర్భాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలో ఆదివారం జిల్లా సీరత్‌ఉన్‌నబీ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రవక్త మహమ్మద్ జీవిత చరిత్ర,ఆయన చేసిన బోధనలు, సమాజానికి అందించిన మానవతా విలువలను సమగ్రంగా వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

## స్వప్న హాస్పిటల్‌లో అధునాతన క్యాథ్ ల్యాబ్ ప్రారంభం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన క్యాథ్ ల్యాబ్ సెంటర్‌ను నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం,వైద్య నిపుణులు, సిబ్బంది ఆయనకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం క్యాథ్ ల్యాబ్‌లోని నూతన యంత్రాలు, అందుబాటులో ఉన్న సాంకేతికత, అత్యవసర చికిత్సల వివరాలను ఆస్పత్రి వైద్యులు ఆయనకు వివరంగా ప్రదర్శించి చెప్పారు.ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ నాలం శశికాంత్ పర్యవేక్షణలో అందుబాటులోకి వచ్చిన ఈ క్యాథ్ ల్యాబ్ సేవలు నిర్మల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల గుండె సంబంధిత రోగులకు ఎంతో మేలు చేకూరుస్తాయని నిర్వాహకులు వెల్లడించారు. హఠాత్తుగా గుండెపోటు (హార్ట్ ఎటాక్) వచ్చినప్పుడు లేదా తీవ్ర రక్తనాళాల సమస్యలతో బాధపడుతున్న వారికి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్‌లో సరైన వైద్యం అందించడం ద్వారా ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ నిర్మల్ వంటి పట్టణంలోనే ఇటువంటి కార్డియాక్ సూపర్ స్పెషాలిటీ సదుపాయాలు అందుబాటులోకి రావడం ఎంతో హర్షణీయమని పేర్కొన్నారు. గతంలో గుండె సంబంధిత ఆపదలు వచ్చినప్పుడు హైదరాబాద్, నిజామాబాద్ లేదా కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేలోపే సమయం మించిపోయి తీవ్ర నష్టం జరిగేదని, ఇప్పుడు స్థానికంగానే ఈ క్యాథ్ ల్యాబ్ అందుబాటులోకి రావడం వల్ల గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలకు గొప్ప ఉపశమనం లభిస్తుందని అన్నారు. మెరుగైన వైద్య సేవలను ప్రాంతీయ స్థాయిలో తీసుకొచ్చిన డాక్టర్ నాలం శశికాంత్‌తో పాటు స్వప్న హాస్పిటల్ యాజమాన్యానికి, యాజమాన్య బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్వప్న హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సభ్యులు,వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పట్టణ ప్రముఖులు,వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## సార్వజనిక్ గణేష్ మంటపంలో ఎస్‌పి ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రంలోని ముధోల్‌లోని సార్వజనిక్ వినాయకునికి ఆదివారం జిల్లా ఎస్పి జానకి షర్మిల ప్రత్యేక పూజలు చేసి గణనాథుని ఆశీస్సులు అందుకున్నారు.వినాయక నిమజ్జన సందర్భంగా వచ్చిన ఆమెకు గణేష్ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించి గణనాథుని ప్రతీకను అందించారు. మండల కేంద్రంలో జరిగే వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి ప్రత్యేకంగా వచ్చి ప్రతి వినాయక మంటపాల వద్దకు వెళ్లి నిర్వాహకులకు సలహాలు, సూచనలు అందించారు.శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరుపుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రతి గణేష్ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు.శోభాయాత్రలో భాగంగా సుమారు 200 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉంటూ శాంతి యుత వా తావరణంలో శోభాయాత్ర జరుపుకోవాలని స్పష్టం చేశా రు.శోభాయాత్రలో పాల్గొన్న పోలీసులకు ప్రతి ఒక్కరు స హకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయికిరణ్, గణేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి తైక్వాండో పోటీలకు నిర్మల్ విద్యార్థులు ఎంపిక



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని భూషణ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ యు14, యు17 బాలబాలికల జిల్లా స్థాయి తైక్వాండో ఎంపిక పోటీలు ఘనంగా ముగిశాయి.జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాథోడ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.ఈ ఎంపిక పోటీల్లో నిర్మల్ జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. వివిధ వయస్సు, బరువు విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పేట అధ్యక్షుడు జి. అంబాజీ, టీవీస్ పెటా అధ్యక్షుడు సత్యయ్య, పిడి ఎం. శ్రీనివాస్,భూమన్న, సీనియర్ పిఇటి భోజన్న, గణేష్, తదితరులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.జోనల్ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అమ్ముల భూషణ్, చిరంజీవి, వంశీ కృష్ణ, శ్రీనివాస్ వ్యవహరించారు.

## నిధుల దుర్వినియోగంపై ప్రశ్నిస్తే పంచాయతీ బంద్



ప్రజాపక్షం/మాక్లూర్ : గ్రామ పంచాయతీలో చెక్ పవర్ విషయంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. ఏకంగా సర్పంచ్‌కు మాత్రమే చెక్‌పవర్ ఉంటే నిధులు దుర్వినియోగం ఏవిధంగా జరుగుతుందో చెప్పాల్సిన అవసరం లేదు. ఇటీవల ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులకు కూడా అందుబాటులో భాగస్వామ్యం చేయడానికి ప్రారంభించింది. సర్పంచ్, ఉపసర్పంచ్‌లు నిధులు దుర్వినియోగం చేసే అవకాశముందని అభిప్రాయముంది. కామారెడ్డి జిల్లాలో నిధుల దుర్వినియోగంపై పంచాయతీలోని సర్పంచ్ దిష్టిబొమ్మను దహనం చేసిన ఘటన విషయంతెలిసిందే తాజాగా గ్రామపంచాయతీకి తాళం వేసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. ఆలూర్ మండలం కల్లెడి గ్రామ సచివాలయానికి శనివారం గ్రామపంచాయతీ ప్రైవేట్ సఫాయి కార్మికులు తాళం వేయటం చర్చనీయాంశంగా మారింది. గ్రా మ ప్రజాప్రతినిధుల మధ్య నిధుల దుర్వినియోగం వి వాదం తీవ్ర రూపం దాల్చిన గ్రామంలో ప్రైవేట్ సఫాయి కార్మికులు చెల్లించే నిధులలో దుర్వినియోగం జరిగిందని ప్రథమ పౌరులపై పాలకవర్గం ఆరోపణ చేయడం కలకలం రేగింది. దానిపై గ్రామం మొదటి పౌరురాలు భర్త ప్రత్యారోపణలు ప్రత్యర్థులపై చేస్తున్నారు. నిధులు ఖర్చుకు సంబంధించిన లెక్కలు ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దాన్ని జీర్ణించుకోలేని పాలకవర్గ ప్రథములు ఏకంగా పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో గ్రామసచివాలయానికి తాళం వేయించటం చర్చకు దారి తీసింది. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం అభివృద్ధి పనుల్లో విచ్చలవిడిగా బిల్లులు రాసుకుని అందిన కాడికి దోచుకుందామని ఒకరిపై ఒకరు తప్పుడు ఆరోపణలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఇలాంటి బిల్లులు మరెన్నో ఉన్నాయని జిల్లాస్థాయి అధికారులు స్పందించి రికార్డులను తనిఖీ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా రు.

## ఏఐకెఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/ నర్సంపేట: ఈనెల 28, 29, 30వ తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రం లో జరుగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) నాలుగవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజులు అన్నారు. నర్సంపేట పట్టణంలోని పాకాల జంక్షన్ నుండి ఆదివారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవానికే భూమి కావాలని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాడుదాం అని వ్యవసాయ విప్లవం వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా నాయకులు భీమగాని మల్లయ్య, ఉపాధ్యక్షులు గట్టి కృష్ణ, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి బండి కుమార్, నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పరిగెల కుమార్ స్వామి, గొర్రె ప్రదీప్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు పూలక్క, పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి, రంజిత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అజయ్, వీరస్వామి, ఎల్లబోయిన ఐలయ్య, రమేష్, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

అధ్యక్షుడిగా తోట రమేష్



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: కరీమాబాద్ దసరా రోడ్డులోని మున్నూరు కాపు సంఘం భవనంలో సంఘం 23వ వార్షికోత్సవం, సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024... 26 రెండేళ్ల కాలానికి సంబంధించిన జమ ఖర్చులు, బ్యాలెన్స్ షీట్‌ను సభ్యుల ముందు సమర్పించగా, సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో భాగంగా ప్రతి సభ్యుడికి రూ. 25వేల విలువైన వెండి కాయిన్‌ను అందజేశారు. అనంతరం 2026...28 రెండేళ్ల కాలానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బండి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా బండి వీరన్న, ప్రధాన కార్యదర్శిగా లక్కాకుల శ్యామ్, సహాయ కార్యదర్శిగా బొల్ల ప్రతాప్, కోశాధికారిగా తోట సురేష్, సహాయ కోశాధికారిగా కొమ్మిని రాజేందర్‌లు ఎన్నికయ్యారు. ఆర్గనైజర్లుగా బండి మోహన్, కోల చంద్రమౌళి, పల్లం సురేష్, కార్యవర్గ సభ్యులుగా పల్లం రాజు, గజ్జల ఉపేందర్, బజ్జూరి వాసు, కస్తూరి వంశీలు ఎన్నికయ్యారు. గౌరవ ముఖ్య సలహాదారులుగా వగిలిశెట్టి అనిల్‌కుమార్, పల్లం రవి, కస్తూరి నాగరాజు, బండి సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్మోగిన వేద మంత్రాలు.. భక్తితో పులకించిన గణనాథుడి ఆలయం



ప్రజాపక్షం/నెక్కొండ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెక్కొండలోని చల్లా గోదాముల స్వయంభూ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. లక్ష్మీ గణపతి, రుద్ర సహిత గణపతి హోమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వయంభూ గణపతికి పంచామృతాలు, పండ్లు, మంగళ ద్రవ్యాలతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చల్లా కుటుంబ సభ్యులతో పాటు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, దేవనబోయిన వీరభద్రయ్య, సుధా మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.